
# ఏడగని మషులు



పాపం రిక్షా గారన్న అకస్మాత్తుగా చచ్చిపో
ం ాడు చచ్చిపోయిన నాటికి అతనికి భార్య
వుంది. పేరు గైరమ్మ. ఇద్దరు పిల్ల
లున్నారు. ఒకడు అయిదేండ్లవాడు, మరొకడు
ఆరేండ్లవాడు. గైరమ్మ పిల్లలను దగ్గరకు
తీసుకుని ఏడ్చింది. వూరికీ, రిక్షావాడకా
దారంగా ఓ మెట్టమీాద మకాం
ప్పడంవల్ల ఆమెను ఎవ్వరూ ఓదార్చ
డానికి రాలేదు. ఆమె చెంపలమీాద కన్నీళ్లు
ఎండవెట్టి పాపం గాలి చల్లగా ఓదార్చింది
రమ్మ గుండెలు గట్టిపరచుకుంది. పొంగిపొంగివచ్చే

దుఃఖాన్ని చెంగుతో తుడిచివేసింది. ముందు ఏమి చెయ్యాలో దిక్కులు తోచని పరిస్థితులను ఆలోచనలగుడ్డలో పోసి వడకట్టింది. ఒకసారి మూటలు మోయాలనుకుంది. కుర్రవాళ్లను వాళ్లింటి దగ్గర, పిల్లింటి దగ్గర పిల్లల నెత్తుకునే పనికి పెట్టాలని అనుకుంది. మరొకసారి అంట్లు తోమాలనుకుంది. ఎందుకనో ఛీఛీ అనుకుంది. అల్యూమినియం కంపెనీలో చక్రం తిప్పితేనో ... తాపీమేస్త్రీకి ఇటుక లందిస్తేనో, అనుకుంది. అప్పుడే ఆమె మనసులో గారపళ్ల తాపీమేస్త్రీ, అవతరించాడు. పచ్చిబూతులతోనే బ్రతికే ఆ మేస్త్రీ, నోటికొచ్చినట్లు యిచ్చకాలాడి, మంచి నీళ్లుతెమ్మని, చేయి పట్టుకున్నట్లు ఆమె గుండె గిలగిలలాడింది. 'సూరన్న బావకు నాను సస్తే అపచారం చెయ్యను. నా దేవుడు నా సూరన్న బావ' అని కళ్లంట నీళ్లు పెట్టుకుంది. ఒకసారి సూరన్న బావ కళ్లముందు తిరిగాడు. గుండెల్లో కదిలాడు. గుడిసెలోనూ, గుడిసె చుట్టూ ఉన్నట్లే కనుపించాడు. కాళీగావున్న ఆ రిక్షా సీటుమీదే

## రంధి సోమరాజు

కూర్చున్నట్లు మెదిలాడు. నీళ్లబిందెలో ఉల వూపాడు. పిల్లలకళ్లల్లో తళతళలాడాడు. గైరమ్మ పిల్లల్ని గట్టిగా కౌగలించుకుని, ఏడ్వబోయింది. అప్పుడే ఆమె వీపుమీద సూరన్న బావ నీ కేమీ భయం లేదని తట్టినట్లయింది. వెనక్కు తిరిగి చూచింది. వెనుక చెట్లు నిలిచివున్నాయి. ఆ చెట్లమీద కిరణాలు చిత్రంగా మెరుస్తున్నాయి. గైరమ్మ దేవుడికిదండం పెట్టింది. పిల్లలనుగుండెలకు చేర్చుకుంది. పొంగివస్తున్న దుఃఖాన్ని హాలాహలంలా మ్రింగింది.

గైరమ్మకు గతం గుర్తుకొచ్చింది. గతంలోని వెన్నెల ఆమెముందు పరుచుకుంది. ఆ దిబ్బమీద వెన్నెల పకపకా నవ్వింది. సూరన్న చేతిలో గైరమ్మ పయిటచెంగు మిగిలిపోయింది.

“ఈ రిక్షామీద కూర్చోవే ... ఈ రి



చుట్టూ తిప్పుతాను'' అనేవాడు.

''కూసుంటానుగానీ, నీకు బాడుగెక్కడ నుండి తెచ్చేది బావా... తిప్పితిప్పి డబ్బులు తెమ్మంటే నా నేటి సేసేది'' అనేది. చిన్నారి చిగురుటాకుల్లా నవ్వేది.

సూరన్న మురిసిపోయేవాడు. ''ఒక్క ముద్దియ్యవే సాలు'' అనేవాడు.

గైరమ్మ గలగలా నవ్వి, ''ముద్దుల కేటిబావా కొనాలా, పెట్టాలా కానీ ఖర్చు లేదు. అవంటే నాకు భయం లేదు బావా... డబ్బు తెమ్మంటేనే నాకు భయం'' అనేది.

వెంటనే సూరన్న గ్రహించేవాడు. ''ఓసీ ముండా! బలేదానివేనే! నాను సెప్పానుగదే ... ఇక సత్తే నిన్ను డబ్బడగనని ... నీ మీద ఒట్టు. ఇగ పాణంపోయినా కళ్ళుముగం చూడను ...'' అనేవాడు.

గైరి 'సూత్తానుగా ఏపాటి నిలకడో ...'' అనేది. సూరన్న మీసంమెలేసేవాడు. ''మాటంటే మాటేనే'' అనేవాడు.

గయ్యిరమ్మ వదిలేది కాదు. ''ఇప్పుడిలాగే అంటావు. అనక పాపం గిలగిల్లాడిపోతూందని జాలిగా మొగమెడతావు. ఆ ఎదవ కల్లుకోసం నన్నే మరిసిపోతావు'' అనేది.

సూరన్న ఓడిపోయేవాడు. రిక్షా విడిచిపెట్టేసి, గబాలున ఆమెదగ్గరకు ఒక్క ఉరుకు వురికి, కౌగిలించుకోబోయినంత పనిచేసి, ''నాకు డబ్బొద్దే ... నువ్వే కావాలి ... నువ్వే ... నిజం ... తల్లితోడు ...'' అనేవాడు.

గైరమ్మ అతనికి దూరంగా తొలిగి, పకపకా నవ్వి, ''అయితే, నువ్విలా కూసోబావా ... పొద్దుటి నుంచీ అలిసిపోయావుకదూ ... ఈ రిక్షా నాను తొక్కుతాను. నిన్ను జోరుగా తిప్పుతాను. సల్లగా ఉంటాది...'' అని రిక్షా సీటుమీద కూర్చునేది.

''నీ దుంపతెగా ... నువ్వెప్పుడు నేర్చుకున్నావే ...ఇ రెత ఉసారుగా తొక్కేత్తున్నావు. అంటూ, ఆమెనలాగే సందిట పొదవుకొని రిక్షా సీటులోనికి లాగేసుకునేవాడు. ఇద్దరి నవ్వులూ, ఆ గుట్ట గుట్టంతా ధ్వనించేవి. చుట్టూవున్న చెట్ల ఆకులన్నీ గుడిలోని చిరుగంటల్లా, మధురంగా కదిలేవి.

గతమంతా గయ్యిరమ్మ కళ్ళల్లో కన్నీటిలా తిరిగింది. రిక్షా దగ్గరకు వెళ్ళి వెక్కివెక్కి ఏడ్చింది. రిక్షా పెడలమీద తలపెట్టి కుమిలిపోయింది. ఆ పెడలు ముట్టుకుంటే పాపమూ మనసు సూరన్న పాదాలు ముట్టుకున్నట్లే తృప్తిపడింది.

రోజులు ఎల్లానికి ప్రవహించకుండా ఉండ లేని నదిజలంలా, ముందుకు వెళ్ళకుండా వుండ లేక పోతున్నాయి. మానవుడు ముందుకు వెళ్ళటం ఆ రోజుల కెంత సహజమో! దినదినం తన ఆకలి తీర్చుకోవలసిన అవసరమూ, ఈ మానవుల కెంత సహజము. ముందుకు వెళ్ళకపోతే యీ భూమికి మరి పుట్టగతులు లేనట్లే. ఆకలి తీరకపోతే మని షికి మరి ఈ భూమ్మీద నూకలుండవు.

పాపం గయ్యిరమ్మ మనసొప్పక రిక్షాను అమ్మి వేసి, ఆ డబ్బుతో ఏదో పని చూసుకునేవరకు కాలం వెళ్ళబుచ్చాలనుకుంది. కానీ ఆ రిక్షాను అమ్మాలంటే తన ప్రియుణ్ణి అమ్ముకుంటున్నట్లు బాధపడింది. భార్య నమ్ముకున్న హరిశ్చంద్రుడిలాగిలగిల్లాడిపోయింది. ఆ రిక్షాను అమ్మడానికి ఆమెకు చేతులురాలేదు. అయినా తప్పేటట్లు లేదు. కానీ కొనబోతే కొరివి, అమ్మబోతే అడివి అన్నట్లు దాని ఖరీదులో సగంకూడా వచ్చే ఆశ ఆమడ దూరమైంది. గైరమ్మకు ఏ పని చేయడానికీ పాలు పోలేదు. కొందరు రిక్షాలు తొక్కేవాళ్ళొచ్చి, ఆ రిక్షాను బాడుగ కిమ్మని గైరమ్మను బ్రతిమాలారు. కానీ ఇందుకూ ఆమె మనసొప్ప లేదు. వాళ్ళెంత చక్కగా ఆ డబ్బులు తీసుకొచ్చి తనచేతిలో పెడతారో, ఆమెకు బాగా తెలుసు. ఆపైన వాళ్ళతోవచ్చే గొడవలు అంతూ, దరీ వుండదు. సైకిలు నెట్లాపొందిగ్గా చూడాలో,అట్లా వాళ్ళు ఖస్తే చూడరు. విసురుగా తొక్కుతారు. దేన్నో విరుగగొడతారు.యిదేమిటంటే మమ్మల్నేం చెయ్యమంటావ్... అంటారు. చక్రంలో గాలి ఉన్నదీ, లేనిదీ చూడరు. రోజుకో ట్యూబు పగుల కొడతారు. ఈ విధంగా వాళ్ళతో అన్నీ చిక్కులే. అన్నీ నష్టాలే.

గైరమ్మకు ఆ సైకిలుకు సంబందించిన అన్ని పనులు తెలుసు. ఆయిలు పోయగలదు. శుభ్రంగా తుడిచి చైను వూడిపోతే చైను తగిలించగలదు. చక్రంలో గాలి తగ్గిపోతే గాలి నిమిషాల మీద కొట్టగలదు. సామానులు లేవుగాని పూర్తిగా ఆసైకిలంతా విప్పిపారేసి తిరిగి బిగించగలదు.

ఆరాత్రి గైరమ్మకు ఓ విచిత్రమైన వూహ తట్టింది. ఆ వూహతో ఆమె గుండె గజగజలాడిపోయింది. అయినా ఆమె ఆ వూహకే కట్టుబడి వుండాలని నిర్ణయించుకుంది.సూరన్న బొమ్మను తలచుకుంది. నీవే నాకు రక్ష అని మొక్కింది. పొద్దున్నే లేచింది. స్నానంచేసింది. సూర్యనారాయణ మూర్తికి దండం పెట్టింది. కచ్చా బిగించింది. పైట చెంగు బొడ్డులో దోపింది. ఇంటినీ కనిపెట్టుకొని ఉండమని పిల్లలతో చెప్పి వాళ్ళను గుండెలకు హత్తుకొని ముద్దు పెట్టుకుంది. విప్లవ రేఖలా సైకిలు రిక్షానుచేరి స్వతంత్రంగా బ్రతకడానికి ముందడుగు వేసింది.

ఆరోజున లోకం తలక్రిందులైపోయింది ఒక్కసారిగా రిక్షామీద గైరమ్మను చూడగానే ఆడది రిక్షా తొక్కడమేమిటనీ జనం వీధిలో విడ్డూరంగా మూగారు. కొందరు ముక్కు మీద వేలేసుకున్నారు. కొందరు 'అవ్వ.... అవ్వ.......' అనీ నోరు నొక్కుకున్నారు. కలి కాలం అని మరి కొందరు వాపోయారు.

'ఆడవాళ్ళు రిక్షా తొక్కడం ఎక్కడా చూడ లేదు. ఎవ్వరో గట్టిగా కళ్ళు తెరిచార కళ్ళద్దాల లోంచి తేరిపార చూశారు. ఒకవేళ పొరపాటు పడ్డామేమో అనుకుంటూ మగవాడేమోనని తిరిగి తిరిగి జాగ్రత్తగా పరిశీలించారు. మరీమరీ ఆమెవైపు గుచ్చి గుచ్చి చూశారు. ఒకటో రకం ఆడదేనని నిర్ధారణ చేసుకున్నారు.

'బాంగుందబ్బాయి..... బాగుంది ఆడవాళ్ళు చేయలేందేముంది. రాజ్యాలేలుతున్నారు. రాష్ట్రీలుగా మారుతున్నారు. రిక్షాలు తొక్కుతున్నారు రీజినల్ ఆఫీసర్లు అవుతున్నారు. ఓహోహో బాగుంది. బాగుంది అన్నాడు చోటా పొలిటీషియన్.

'అరే లదికాదురా తమ్ముడా ఇందులో ఏదో కథ వుండి వుంటుంది. యీ రిక్షా రాణిగారి అంతర్వాణి యీవిషయంలో ఏం పలుకుతుందో కాస్త ఎలికించి చూడు'

'జానెను లగాలోయ్. అడగాలి. ఇదిగో ఓ రిక్షా లమ్మా..... నువ్వెందుకు తొక్కుతున్నావు... రిక్షా.... ఇలా అడిగినందుకు మరేమి అనుకోకు......'

గైరమ్మ రిక్షా దిగింది. విడ్డూరాన్నిమొగంలో తోముకున్న జనాన్ని నిలువునా చూసింది. ''ఎందుకుతొక్కుతానో మీకుతెలియదాబాబూ'' అంది.

'అబ్బే ... అబ్బే... తెలిస్తే ఎందు కడుగుతాం.. .'

'కడుపుకోసం బాబూ. ..

'ఏంటీ.. . కడుపుకోసమా . రామరామ లోకం ఎంత పతనమైపోయింది. ఏమిటమ్మా సరిగా చెప్పు నాకర్థమవలేదు. '

'ఏటి సెప్పను బాబూ..... మీరు సదువు కున్నోరు అన్నీ తెలిసినోరు. తెలియనట్లు మాటాడితే ఏమి సెప్పను..... కూడు లేనోళ్ళ బాధలు కుక్కలకు తెలియువు......'

'అర్థమైందమ్మా.... అర్థమైంది. అయితే యీ వూరంతా నీకు తెలుసా...''

'తెలియకేం బాబూ.... మీరెక్కడికి తీసి కెళ్ళమంటే అక్కడికి తీసికెల్తాను.........'

'వండర్‌ఫుల్..... వండర్‌ఫుల్... మనం ఎక్కడికి తీసుకుపోతే అక్కడకు వచ్చేస్తుంది'ఎవ్వరో వినబడీ వినబడకుండా నవ్వుల్లో ఆమాటలను నలిపేశారు. బహుశా (కా) లేజీ విద్యార్థులై వుంటారు.

గైరమ్మకు చెందిన ఎర్రని చూపు సూటిగా వారివైపు జ్వలించింది. ఆమె ఏమీ మాటాడ లేదు.

'కట్టమంటారా బాబూ .' అందిమెల్లగా.

'మరి నువ్వు కిందికి బోల్తా కొట్టించ కుండా ఉంటావని వూచీ ఏమిటి? దెబ్బలు తగి లినా ఏమీ ఫరవా లేదు కాని కట్లు అవీ కట్టించు కోవడం అంటె మాకు సుతరామూ ఇష్టం ఉండదు.

'చాలా బాగ తొక్కుతాను బాబూ. . మీరె సూత్తారుగా. '

'కనుక చూసాం . పంటెండా దెబ్బలు తగిలితె ఎంత చక్కగా తగిలాయా అనిపిస్తుం కొత్త చొక్కా తొడుక్కున్నప్పుడు చూసుకొం అలా చూసా మన్నమాట. ఇంతకీ నీకు లైసెన్సు

వుందా......'

'ఉంది బాబూ......'

'ఏదీ చూపించు.......'

'ఇదిగోనండి.....'

అప్పుడే ఓ రిక్షావాడు లోనికి జొరబడి, 'ఇది దీన్ది కాదండి..... దీని మొగుడిది.....'

అందరూ గొల్లున నవ్వుతారు.

'ఎందుకండీ నవ్వుతారు. యీ రిక్షా మా సూరన్న బావది. ఆడు సచ్చిపోనాడు. ఇప్పుడు నాదేకదూ.... యీ లైసీనుసు ఆడిదే...... మరి నాకు సెందదూ.....' అంది.

అందరి మొగాల్లోనూ ఒక్కసారి ఏమిటేమిటీ అన్నట్లు 'క'ళ' కళవళ పడింది. పైకి క్రిందికి లేచిపడే కెరటమైంది.

'ఇదేం వోరసత్తం అనుకున్నావేటే గయిరమ్మా..... లైసీనుసులకు వోరసత్తాలుండవు'

'ఔను.నిజం. మంత్రి కొడుకు మంత్రి కావాలని లేదు. గుమాస్తా కొడుకు గుమాస్తా కావాలని లేదు. యీ కాలంలో దేనికీ వారసత్వం లేదు.

'వూరుకోండి బాబూ నాకు తెలియకపోతే మరీ సెప్పుతారు. మా మునిసేబు గోరబ్బాయి మునిసీబయ్యాడు. కరణం గోరబ్బాయికరణమయ్యాడు. వున్నమాట సెప్పండి బాబూ.'

"బాబోయ్ ... ఇది టక్కరి ముండండీ ... దీని రిక్షా ఎక్కకండి ..' ఆడోళ్ల రిక్షాలెక్కితే పాడైపోతారు. నా మాట ఇనండి ... "

గైరమ్మ కుతకుతలాడిపోయింది. "మగోళ్ల రిక్షా లెక్కిన ఆడోళ్లందరూ సెడిపోతున్నారా .. ఏటి రండి బాబూ... "

"నాను సెప్పాను గదండీ .. ఇది దొంగముండని

"ఎవడవురా నువ్వు నన్ను తిడతావు ... "

"ఎవతివే నువ్వు మాకు పోటీగా వస్తావు ... ఒరే రిక్షా తమ్ముళ్లా రండిరా ... రండి ... ఇక మనక బతుకుల్లేవు. ఆడోళ్లు రిక్షాలు తొక్కేత్తున్నారు. మన మగోళ్లరిక్షాలు మగోడెవ్వడూ ఎక్కడు. తొందరగా రండొరేయ్...దీనికి బుద్ది సెప్పకపోతే లాభం లేదు.',

ఈ సంభాషణంతా విన్న నల్లకోటు తొడుక్కున్న కళ్లజోడు లేని ఓ కుర్రప్లీడరు గైరమ్మ మాటాడ్లిన విధానానికీధైర్యానికీఆశ్చర్యపోయాడు గబాలున ఆ గుంపులోనికి చొరబడి,

"ఎవడివయ్యా నువ్వు? ఆ అమ్మి రిక్షా తొక్కకుండా ఆపడానికి. నువ్వెలా బ్రతుకుతున్నావో, ఆ అమ్మి అలాగే బ్రతుకుతుంది. బ్రతకడం అందరిజన్మహక్కు. ఆమె కష్టించి బ్రతుకుతానంటోంది కానీ, దొంగపనీ, దొసగుపనీ చేయుటం లేదు. భారత రాజ్యాంగం ప్రకారం ఆమె తరుపున న్యాయం పూర్తిగా వుంది.

"ఈయువ్వారంముదిరిపోతుందర్రోయ్‌రండి, రండి' పీడర్లు కూడా వచ్చేత్తున్నారు ఈ భాగోతంలోకి. ఆడోళ్లంటే అందరికీ అతిమానమే ... (అభిమానమే) ..."

"పోసీ, ఆడోళ్లంయినా ఎక్కండమ్మా నా బతుకెల్లిపోద్ది ... "

"తప్పు తప్పు అలా అనకమ్మా! నిన్ను బాధపెట్టటం మా కిష్టం లేదు. భారత స్త్రీజాతికే కళంకం. మేం నీ రిక్షా ఎక్కడం... ఇంత ఆటవికత్వం మాలో లేదు. ...,'

"అలా అనకండి తల్లీ... చక్రాలు తిప్పుతున్న సిట్టి సెల్లాయిలున్నారు. దంపుళ్లు దంపుతూన్న పెద్దక్కలున్నారు. ఒటేళ్లలో రుబ్బనేకసేతులు పడిపోతున్న ఆడబడుసులున్నారు. మిల్లుల్లో బల్లులైపోతున్న తల్లులున్నారు. నన్నీపని చేసుకోనీండమ్మా ... మీరే సిన్నసూపు సూత్తే ఇక నా బిడ్డల గతేటి తల్లీ. ."

"అబ్బో! యిది శానా సదువులు సదివిందండోయ్... మన సంఘంముందు దీని సంగతేటో తేల్చుకోవాలి .. సంగం నాయుడ్ని రంగంలోకి తీసుకు రావాలి. ... పదండర్రా, పదండి ..."

అప్పుడే ఓ పోలీసు వచ్చి, "ఏమిటి గుంపు యిక్కడనుంచి పోండి" అన్నాడు.

"ఏమండోయ్! పోలీసయ్యగోరూ! ఆడుది రిక్షా తొక్కుత్తూందండీ. దీనిసంగతేటోసూడండీ.

"ఆడోళ్లు రిక్షా తొక్కడమేమిటోయ్ నీ ముఖం"

"నిజం బాబూ! నాను శానా బాగా తొక్కుతానండీ .."

"ఏమి టేమిటీ? నువ్వు రిక్షా తొక్కుతావా?

"ఔను బాబూ!"

"అదెల్లా వీలవుతుంది. ఆడోళ్లు తొక్కడం నే నెప్పుడూ చూడలేదే ... "

అప్పుడే ప్లీడరు కలుగజేసుకుని "ఇప్పుడు చూస్తున్నావు కదటయ్యా! ఇంకేం చూడాలి .."

"అదేమిటండీ! మీరుకూడా అలా అంటారు"

"ఏం? ఆమె హక్కును కాదన మంటావా?"

"హక్కులంటూ చిక్కులు తెచ్చిపెట్టకండి ప్లీడరుగారూ ... మొండివాదనలు మానేసి, నిండైన మాట చెప్పండి" ఎవరో పెద్దమనిషి గొణిగాడు.

"అదికాదండీ! నా మాట వినండి! ఆమెను చూస్తూవుంటే జాలేస్తూంది. భర్త చచ్చిపోయాడు. పాపం పిల్లల్ని పోషించాలి. ఆమెకీపని చేతనౌను. ఇలాంటి పరిస్థితులలో ఏ ఆడదయినా ఇంకేం చేస్తుంది?

"మరో ఆడదయితే, అంట్లుతోముతుంది"

"ఏమండోయ్ 'మీరు పెద్దమనిషిగామాట్లాడటం లేదు. ఆమెను కించపరచటం ఏమీ సబబుగాలేదు. మీరు బిజినెస్‌మానేసి,బంట్రోతు ఉద్యోగం చెయ్యమంటే చేస్తారా?"

మీ సబబులు, సందర్భాలు కట్టిపెట్టండి. అసలు లోకంలో ఎవ్వరికీ యిష్టంలేనిపని చెయ్యడానికి ఆమె కేం హక్కువుందండీ?"

"ఎవ్వరికీ యిష్టంలేదని మీ రెల్లా చెప్పగలరండీ? అయినా, అందరికీ యిష్టంలేదన్నంత మాత్రంలో న్యాయం అన్యాయంగా మారిపోతుందేమిటీ? అందరూ సూర్యుడు నల్లగావున్నాడంటే కుదురుతుందేమిటి?"

'ప్లీడరుగారూ ఎందుకండీ అనవసరంగా రొప్పుతారు. పదుగురాడు మాట పాటియై ధరజెల్లు, మన మందరమూ ఏమంటే అదే న్యాయం....'

'ఆ రోజులు పోయాయండీ పుల్లయ్య మనమందరమూ అన్నంత మాత్రంలో అది న్యాయమైపోదు. ఏది న్యాయమో అది న్యాయమవుతుంది.'

'నిజం .... నిజం ....ఏది న్యాయమో అది న్యాయమవుతుంది. ఏది వంకాయో అది వంకాయే అవుమంది. ఎవడు ప్లీడరో వాడు ప్లీడరవుతాడు.. ఎవడు కూలీయో వాడు కూలీ ఔతాడు. నిజం ... నిజం ... ప్లీడరు గారూ.... ఇంటికి వెళ్లి చిన్ని ముక్కాలిపీట వేసుకొని ఆబోర్డు కాస్త వెనక్కి తిప్పండి ... ఎందుకైనా మంచిది.'

అందరూ మల్లెపూలగంప తిరగబడినట్లు విరగబడి నవ్వుతారు.

పోలీసు కలుగజేసుకొని, నడిరోడ్డు మీద నిలబడి న్యాయాన్యాయాలు నిర్ణయించడం కష్టం సార్ ... ఇదిగో అమ్మా .....నీకు లైసెన్సు లేదు. అంచాత నువ్వు రిక్షా తొక్కడానికి వీల్లేదు. తిన్నగా ఇంటికి వెళ్లు. లేకపోతే కేసు పెట్టవలసి వస్తుంది.'




వెంటనే ప్లీడరు, 'ఇదిగో నువ్వేం భయపడకు .. నీకు లైసెన్సు తెచ్చిపెట్టే బాధ్యత నాది. వీళ్లంతా అప్పుడేం చేస్తారో చూస్తాను.'

'పోనీ బాబూ ... ఇందరి కిట్టంలేని పని నేను చేసి ఏబావుకుంటాను. ... మరో, పనేదో చూసుకొని పొట్ట గడుపుకుంటాను.'

'అలా ఎప్పుడూ వెనుకడుగు వేయకూడదు నీకెందుకు నేనున్నానుగా! రేపొద్దుటమీాయింటికొస్తాను. నువ్వు సిద్ధంగా ఉండు. నేను మునిసిపల్ ఆఫీసుకు తీసుకొనిపోయి లైసెన్సు ఇచ్చే ఏర్పాట్లు చేస్తాను.'

'వెంటనే అక్కడున్న రిక్షావాళ్లు 'ఎలాగిత్తారో మేం చూత్తాంగా ... మేమే, అంత గాజులు తొడిగించుకొని కూచోలేదు.'

'ఒరేఒరే ... అలాగనకురా ... దానికీ గాజాల్లేవు. అది మగోడుకన్నా మగోడులా ఉంది'

'ఉండరా నువ్వేటి .. ఇదిగో గంగరమ్మా మేంసెప్పేదినుకో .... నీకు లైసినీ సొచ్చినా మేం నిన్ను సైకిలు తొక్కనివ్వం. అంతే ... ఏటనుకున్నావో .... మళ్లీ సెప్ప లేదనేవు. మరిసిపోకు సుమీ....'

ప్లీడరు ఎఱ్ఱగా వాళ్ళవైపు చూసి, ఈదవు ర్జన్యం కబురు కట్టిపెట్టండి. లైసెన్సు పుచ్చుకోడం ఈరోడ్డుమీాద ఈ యమ్మ రిక్షాతొక్కడం తప్పకుండా జరుగుతుంది. మీారు కాదు, మీా తలలోని జేజెమ్మకూడ దీన్ని ఆపలేదు.' అని, గంగరమ్మను దగ్గరగా పిలిచి ఆమె పేరు, ఇంటి పేరు కనుక్కొని, నీకేం భయంలేదని అభయహస్తం ఇచ్చి, ఇంటికి వెళ్లిపోయాడు.

గైరమ్మ మెల్లగా సైకిలు నడిపించుకుంటూ దీనంగా ఇంటివైపు దారితీసింది. చుట్టూ ఉన్న జనం వెర్రినవ్వు నవ్వుతూ అటూ ఇటూ కదలి పోయారు.

రిక్షావాళ్లు గంగరమ్మను నానా బూతులు తిడుతూ 'తెగించిన ముండ' అన్నారు. 'మనం కాస్త జాగర్తగా, ఉండాల్రోయ్ అపొట్టి పీడరు మాగట్టోడు....' అనుకున్నారు.

2

ఇంటికి వెళ్లగానే ప్లీడరు శేషగిరికి అనంతమైన ఆలోచనలు పుట్టుకొచ్చాయి. భార్యామణిని పిలిచాడు. 'లీలా ... ఒక్కమాట, ఇలా నాముందు కాస్సేపు కూర్చో ....' అన్నాడు.

లీల కాస్త దూరంగా నిలచి నవ్వుతూ కళ్లతోనే ఏమిటి విశేషమంది.

'చెప్తా మాట' అన్నాడు.

'అన్నం తినేసి ఆమాటలు చెప్పుకోరాదదూ. మీకంత కంగారు'

'అఖండమైన కీర్తి నాకాళ్ళముందు నిలచి ఉంది లీలా ... కౌగలించుకోవాలో ....దూరం తొలగిపోవాలో తోచకుండా ఉంది. కాస్త దగ్గరగా రా... మరీ అంత దూరంగా ఉంటే, దూరంగా ఉంటే చెప్పే ఉత్సాహం ఉండవలసినంత బలం ఉండదు ...

'మీాకు కావలసింది కీర్తి కాని నేను కాదు కదూ ... దూరంగా ఉంటే మాత్రం ఏం..... అదేం ఖర్మో .... ఈ భర్తలకు కీర్తి కావాలి. పాపం భార్యలకు మాత్రం భర్తలే కావాలి. ఛీఛీ.. ఏం కాపురం ...'

'నోనో .... భర్తలకు కీర్తి ఎలా కావాలో భార్యలకు అలాగే మరి డబ్బు కావాలి. నాకు కీర్తి ఎలాగూ వస్తుంది. నీదగ్గర కావలసిన డబ్బు ఉండనే ఉంది అంచాత మన కాపురానికేం. బంగారం లాంటి కాపురం ....'

మీా ఒడుపుల కేంలేండి ... ఈసారి నేను ఛస్తే డబ్బివ్వను.'

'అబ్బబ్బ ... ఎప్పుడూ డబ్బుమీాదేకదా బెంగ! వెధవది డబ్బు తగలేస్తేనేగాని కీర్తి రాదు. కీర్తిని పాడుచేసుకుంటేనే గాని డబ్బు పుట్టదు. చూడు లీలా నన్నేం తగలెయ్యమంటావ్...'

'మీా కిష్టం వచ్చింది తగలేసుకోండి... నాకేం. నాకు ఆకలేస్తోంది. నేనుపోతా ...'

'ఆకలి మనకోసం పుట్టింది లీలా... ఆకలికోసం మనం పుట్టలేదు. మనకోసం వచ్చిన పెద్దమనిషి వీధి అరుగుమీాద ఎంతసేపైనా నిలబడతాడు. తెలుసుగా. అంచాత మనకోసం పుట్టిన అన్నమూ అంతే ...'

'సరే మీాకోసం పుట్టిన ఆ అన్నం పెద్దమనిషిగారు వచ్చేవరకూ మీారక్కడే కూర్చోండి. నేను పోతా.'

'మై గుడ్‌గాడ్ .. ఇహ లాభంలేదు ఇదిగో లీలా నేనూ వస్తున్నా ... కాని, ఒక్కటి చెప్పు. నువ్వు ఆడాళ్లను ప్రేమిస్తావుకదూ ...'

'ఏం ... ఎక్కడైనా ఓ అమ్మాయిని చూసుకున్నారేమిటి ...'

'రామ ... రామ ... ఎంతమాటన్నావ్ ...అది కాదు లీలా ... నీకు ఆడవాళ్లు ఎలాంటిపనులు చేయడం ఇష్టం?'

'టెన్నిస్ ఆడటమంటే నాకు చాలా ఇష్టం అండీ ....'

'ఏహెహా చాల బాగుంది తరువాత '

'హాయిగా కారులో బీచిఒడ్డుకు షికారుపోవడం ఇష్టమండీ ...'

'తరువాత ...'

'అక్కడ వేరుశనగ పప్పు తింటూ పైకి క్రిందికి ఉయ్యాలలాగే కెరటాలను చూస్తూ కూర్చోడం అంటే ఎంతో ఎంతో ఇష్టం'

''అద్భుతం...అద్భుతం...అయితే లీలమ్మగారూ'' ఒక్కమాటండి. ఆడవాళ్లు రిక్షాలు లాగడం తమకు ఇష్టమా అండి.'

'అదేమిటీ. ఛీఛీ.'

'పోని అంట్లు తోమడమో ...'

'అసలిష్టంలేదు.'

'వెరీ గుడ్ . రేపటినుంచి ఈ ఆంధ్రావనిలో అంట్లు తోమేవాళ్లు ఉండకుండా చేసేస్తాను.'

'ఆ విధంగా డబ్బు ఆదాచెయ్యాలని చూస్తున్నారేమిటి ... ఎల్లుండి నుండి మసి చేతులతో మీా పరువు పదిమందిలో తీసేస్తాను.'

'అందరిళ్ళల్లోనూ మసి చేతులే ఉంటే మర్యా తీసే దేమిటిలే పరువు ... చూడు లీలా నాయొక్క అసాధారణమైన తెలివితేటలవల్ల ఈ అంట్లు తోమే పిల్లల స్టేటస్ రేపటినుంచి పెంచేస్తాను. అంట్లుతోమే పిల్లలు సాధారణంగా తెలివైన వాళ్లయి ఉంటారు. వాళ్లు బలంగా ఉండడం పరేసరి. తెలివి, బలం కలిస్తే ఈ జీవితపు సైకిలు తొక్కడం చాల సులువు. అంచాత వాళ్లంతా ఇహ రేపటినుంచి సైకిలు రిక్షాలు ఉషారుగా తొక్కుతారు.'

''ఏ పేపర్లో చూశారండీ! యీా కార్టూన్ నన్నాకా ... పాడనిస్తారా...''

''పేపర్లేం ఖర్మ! పబ్లిక్ రోడ్డుమీాద చూశాను. మన మస్తిష్కం దాన్ని ఫొటో తీసుకుంది. యీలోకం ఆర్టుగ్యాలరీలో దాన్ని త్వరలోనే ఆవిష్కరిస్తాను. మరి చూసుకో తడాఖా...''

'ఎవ్వరైనా వింటే నవ్వుతారు వూరుకోండి. ఇప్పటికే ఆడవాళ్లకు బోలెడన్ని పనులు అంటగట్టే, మగాళ్లు మొద్దుల్లా తయారవుతున్నారని ప్రపంచంగోలెత్తిపోతోంది. అయినా మీాకిలాంటి రాక్షసపు ఆలోచనలు పుడతాయేం....'

'అలాగా పాపం ... రిక్షాలులాగే మగవాళ్ళంతా రాక్షసులన్నమాట! మరి ఈ మగరాక్షసులను పెళ్లాడేందుకు ఎంచక్కా ఆడదేవతలు దివినుండి దిగుతారు కాబోలు.

'అయితే మొగుడు రిక్షా తొక్కితే పెళ్లాం కూడా పాపం రిక్షా తొక్కాలా ...'

'ఔను లీలా ... ఔను. ప్లీడరు పెళ్లాం ప్లీడరు ...డాక్టరు పెళ్లాం డాక్టరు, ఇంజనీరు పెళ్లాం ఇంజనీరు అయితే ...ఎంత సుఖం ...'

'ఔనౌను. చాలసుఖం ... రేపటినుంచి మంగలి పెళ్లాం మజాగా తయారై ఉషారుగా క్రాపులు వేస్తే బలే సుఖం ... బలే సుఖం . '

'వండ్రఫుల్ ఐడియా . ఏదీ షేక్‌హాండీయ్యి ... లీలా నువ్వు నిజంగా ప్లీడరు పెళ్లాని వనిపించుకున్నావు. నామాట కొంచెం విను.

'మా 'లా' ప్రకారం ఆపనికి అంగీకారం కుదురుతుందేమో గాని, ఈ ఎదగని మనుష్యుల మధ్య ఇలాంటి పనులు జరగడం కల్ల.'

మనుషులు ఎదగకపోతే ఏ ఉద్దేశంతో మనిషి కావాలన్నమాట. ఎదగని మనుష్యులంతరకూ కలసి, మనిషిని చంపెయ్యొచ్చన్న మాట.'

'అది తప్పే అనుకోండి....'

'అయితే నామాట విను. ఈమధ్య ఓ రిక్షావాడు చచ్చిపోయాడు. అతని భార్య రిక్షా తొక్కగలదు. పిల్లల్ని పోషించడానికి, తన బ్రతుకును ఎలాగో ఈడ్చి పారెయ్యడానికి, ఈరోజున వీధిలో నిలబడింది. ఆమె మొగం చూస్తే చాలు ఆమె ఎంతోపవిత్రమైనదని అర్థమవుతుంది. ఆమెలో ఏదురుద్దేశమూ లేదు. ప్రజల్ని వంచించాలని గాని, ఏ రకంగా ధనాన్ని సంపాదించాలని గాని, ఆమెలో కొంచెం కూడ లేద కాని ఆమెక ఈశ్వరదత్తమైన శతాబ్దపు మనిషి ప్రతిభ

కాసిస్తున్నాడు. నువ్వు చెప్పు లీలా ... ఆమె ఈస్థితిలో ఏమి చెయ్యాలి? ఈ రాక్షసుల పిచ్చి భావాలకు ఆమె బలికావలసిందేనా?'

'నిజమే. ఆమె బ్రదకవలసిందే. కాని ఈ ప్రజలు సాగనిస్తారని నేననుకోను. అంత కల్చర్ ఇంకో యుగానికి కాని రాదు'

'ఈయుగంలోనే వస్తుంది లీలా ... నేనందుకు నా ప్రాణాన్ని ఒడ్డి నిలుస్తాను. నీవు కొంచెం చేయూత నియ్యి. హైకోర్టు వరకూ వెళ్ళవలసి వచ్చినా రావచ్చు. ఇక్కడ ఏమంత ఖర్చు కాదనుకొని అక్కడకు వెళ్ళితే రానుపోను చార్జీలకు, భోజనాలకు, ఈలోగా ఆ మనిషిని కాస్త కాపాడటానికి కాస్త పైకం కావలసి ఉంటుంది. దీనికి మరి నువ్వు కాస్త చల్లని చూపు చూడాలి.'

'ఛా ... అదేమిటండీ .. అలా అంటారు. ఇలాంటి పనికి నేనివ్వనంటానా ...దీనికింత ఉపోద్ఘాతమా .... '

'నువ్వు ఇవ్వవని కాదు లీలా ...ఇందులో ఇంత కష్టమున్నదని ...ఇహ రేపటి నుంచే నేని పనిలో నిమగ్నుడనౌతాను. నెగ్గితే నాకీర్తి దశ దిశలా వ్యాపిస్తుంది. ఈకేసులో విషయాలు రేపటి విద్యార్థులకు పాఠాలుగా ఉంటాయి.

అలాగే జరుగుతుంది లెండి. లేవండి భోజనానికి'

భార్య ఆశీర్వదిస్తే తప్పక ఫలిస్తుంది డార్లింగు .... ' నవ్వుతూ శేషగిరి భోజనాని కూర్చున్నాడు.

(3)

గౌరమ్మ ఇంటి ముందు కూర్చుంది. పెద్ద కుర్రాడు గుణింతం దిద్దుతున్నాడు. చిన్నవాడు తల్లి వీపుమీద ఉయ్యాల వూగుతున్నాడు. గౌరమ్మ ఆకాశంలోకి చూస్తూ ఏమిటో ఆలో చిస్తోంది.

'అమ్మా నాకు పుస్తకం కొనిపెట్టవే'అంటూ పెద్ద కుర్రాడు తల్లివైపు ఆదోలా చూశాడు.

'కొంటాలేరా .... వేళయింది. అన్నం తిందువుగాని లే.' అంది గౌరమ్మ.

కుర్రాడు భయపడుతూ భయపడుతూ, 'నాకు ఆకలిగా లేదమ్మా...' అన్నాడు.

'ఏమి తిన్నావురా ఆకలిగా లేకపోడానికి...పద... అన్నం పెడతా...' అంటూ వీపు మీద వూగు తూన్న కుర్రాడ్ని, నువ్వుండరా ... ' అని వాణ్ణి దింపి, గదిలోనికి వెళ్ళింది.

తల్లి అలా గదిలోనికి వెళ్ళగానే పెద్దపిల్లాడు గజగజ వాడిపోయాడు. వాడి కళ్ళ వెంట నీళ్ళు తిరిగాయి.

అప్పుడే ఆ తల్లి, 'అన్నం ఏదిరా...' అంది. నేరం చేసినవాడిలా ఆ పెద్దకుర్రాడు మాటా మంతీ లేకుండా నిలబడిపోయాడు. వాడి బుగ్గలమీద కన్నీళ్ళు ప్రవహిస్తున్నాయి. చిన్న వాడు ఏదో చెప్పాలని పెదవి కదిపి, అన్నవైపు చూసి, అమ్మవైపు చూసి బెదురు బెదురుగా [illegible]

గౌరమ్మ తిరిగి 'ఏమైందిరా అన్నం...... కుక్కలకు పెట్టేశావేటి....' అంది.

పెద్దవాడు మెల్లగా నోరువిప్పి, 'లేదమ్మా.. మరేమో.... అయుబ్బెవ్వడో ఆకలంటూ వచ్చా డమ్మా... కొంచెం అన్నం పెట్టాను. మరేమో గబగబా తినేసి, ఇంకా ఆకలౌతోంది ఇంకొంచెం అన్నం పెట్టవూ అన్నాడు. చాలా ఆకలిగా ఉన్నా డమ్మా ఎన్నో రోజులయిందంట తిని..... రోజూ రోజూ తింటున్నాంగా అమ్మా మనం అన్నం. . ఈ ఒక్కరోజూ మానేదామే.... ఆ అబ్బిని చూస్తే ఏడుపొచ్చిందే!

గౌరమ్మ కొడుకును కౌగలించుకుంది. కంటికీ మింటికీ ఏకధారగా ఏడ్చింది. 'ఇంత మెత్త నోడివి ఎలా బతుకుతావురా.... జొన్న పొత్తులు కాల్చి ఇస్తాను రండి.... తిందురుగాని....' అని వాళ్ళను మరింత దగ్గరకు చేర్చుకుంది.

మెల్లిగా, 'మనం పేదోళ్ళం బాబూ.... మనకేలేదు. అడుక్కునే వాళ్ళ కెక్కడ పెట్ట గలం. మీ అయ్యవుంటే రోజూ మూడు నాలుగు తెచ్చి పడేశేవాడు. ఇప్పుడెక్కడనుంచి వస్తాదిరా డబ్బు.....'

పెద్దవాడు తల్లి కాళ్ళదగ్గర కూర్చొని తలవంచి, 'అమ్మానేను ఐస్ ఫ్రూటు లమ్ముతానే అవి అమ్మితే బోలెడు డబ్బొస్తాదమ్మా...'

ఆతల్లి వాడ్ని గుండెలకు హత్తుకుంది. ఆమె కడుపునెవ్వరో తరిగినట్లయింది. ఆమె కంటిముందు నడి వేసవిలో జోళ్ళులేని పసి కుర్రాడు, దాహంవేస్తున్నా ఆ ఐస్ ఫ్రూట్లు ముట్టుకోకుండా వీధుల్లో అరచి, అరచి వడ దెబ్బ తగిలి పడిపోయినట్లు ఏదో భయంకర మైన దృశ్యం కదలి పోయింది. గౌరమ్మ కెవ్వన అరచి కొడుకు తలను తన తలకు చేర్చి వలవల ఏడ్చింది.

ఆమె మనో నేత్రాన, ఏవేవో నీడలు పెరిగి పోయాయి. జోళ్ళకు పాలిష్‌వేసే దిక్కులేని కుర్రాళ్ళు, ఆమె కంటిముందు చిదిగిపోయిన గుండెలతో నిలచారు. హోటళ్ళలో కప్పులు కడుగుతూ టేబులు తుడిచే పిల్లలు, ఆ తుడుపు గుడ్డకన్నా హీనంగా నీళ్లోడుతూ వేద నగా కనిపించారు. కొలిమిదగ్గర తిత్తి వూదుతూ ఆ వేడికి తట్టుకోలేని పసి పిల్లలు కాలిపోతూ వంక రలు తిరిగిపోతున్న లేతీగలా ఆమె పాదాలు ముందు రాలి పోయారు. గౌరమ్మ విహ్వలంగా అరచింది.

'వద్దు నాయనా వద్దు...నువ్వేమీ చెయ్యొద్దు. నువ్వు బాగా చదువుకోబాబూ ..... మిమ్మల్ని నేను ఎలాగో కష్టపడి చదివింతాను'' అంది.

అప్పుడే శేషగిరి ఆ గదిముందు నిలబడి గౌరమ్మను పిలిచాడు.

గౌరమ్మ ఉలిక్కిపడింది. 'రండి బాబూ రండి... సూడండి బాబూ... ఈ పిల్లల్ని... ఈళ్ళ నెలాసాకేది బాబూ....'

'నీకేం భయం లేదు గౌరమ్మా... నీవు ధైర్యంగా ఉండు. పొద్దుట నువ్వు మాట్లాడిన విధంచూసి నాకు చాలా [illegible]

ఒకరి సొమ్ముకాదు. నీపిల్లల్ని నీవు పెంచుకో డానికి నీకు తోచిన మంచిపని చేస్తున్నావు. ధర్మం నీ తరపున పూర్తిగా ఉంది. ఇంతకన్నా నీ కేమి కావాలి...'

'ఏటో బాబూ... నాకు భయంగా ఉంది. ఆళ్ళన్నట్టు అంట్లు తోముతాననుకో బాబు ఏటొస్తాది.... పదొచ్చె....పరకొచ్చె. .. ఈ పిల్లల్ని నాకు సదివించాలని ఉంది బాబు. ఈళ్ళంతే సత్తెగాలపోళ్ళు. ఎలాగ బసతుకుతారో ఏమో'

'నిక్షేపంలా బ్రతుకుతారు. ఆ బెంగ పెట్టు కోకు నువ్వుమాత్రం ఎవరు బెదిరించినా హడలి పోకుండా ధైర్యంగా నిలబడు. అంతే మిగిలిందంతా నేను చూస్తాను. నీకు లైసెన్సు రేపే ఇచ్చే ఏర్పాటు చేస్తాను. నువ్వు రేప్పొద్దుటే మునిసిపల్ ఆఫీసుకు రా....'

'నానా చిక్కులున్నాయనుకుంటాను బాబూ'

'ఏమీ లేవు. అవన్నీ చూసే వాణ్ణి నేనున్నాను.'

'ఏటో బాబూ నా గుండె దడ దడ లాడు తోంది, ఈ రిక్షావాళ్ళను చూస్తే అదేటో భయంగా ఉంది.'

'వాళ్ళు నిన్నేమీ చేయలేరు గౌరమ్మా..... అనవసరంగా వాళ్ళు బెదిరి పోతూవుంటే ఎవరేం చేస్తారు. ఈ రిక్షాలు పుట్టకముందు నా చిన్న ప్పుడు గుర్రపు బళ్ళుండేవి. ఇప్పుడవన్నీ ఏ మయ్యాయి. ఆరోజుల్లోవాళ్ళు ఈ రిక్షావాళ్ళను రోడ్డుమీద కాలు పెట్టనివ్వకుండా చేస్తే వీళ్ళివు డెక్కడ ఉండేవారు? బస్సు పుట్టి బళ్ళవాళ్ల కడుపు కొట్టిందని నీవు వినే ఉంటావు. ఇదే నిజానికి యుద్ధం అంటే మనిషి మార్పుతో యుద్ధం చేస్తున్నారు. మార్పుననుసరించి నడచుక పోతున్నారో వారు బాధ పడు తున్నారు. లేనివారు ఆ మార్పుల ఇరుసులో బడి నలిగిపోతున్నారు.

ఇప్పుడు కూడ కొంత మంది జట్కాబళ్ళ వాళ్ళు కనిపిస్తారు. వాళ్ళకు కూడు ఉండదు. వాళ్ళ గుర్రాలకు దానా ఉండదు. ఏక్షణాన్నైనా విచ్ఛిన్నానికా చక్రం ఊడిపోతుందేమో అన్నట్టుగా ఉంటుంది ఆ బండి. అయినా దాన్నే పట్టుకొని వ్రేలాడుతారు. వారిని చూస్తే జాలేస్తుంది. కాని వాళ్ళు మారలేరు. రేప్పొద్దున్న ఈరిక్షా వాళ్ళు కూడ ఇలాగే ఇరుకున పడతారు. కొద్ది రోజుల్లో ఆటో రిక్షాలు వస్తాయి. వీళ్ళకు వాటిని త్రొక్కడం చాతగాదు. అది నేర్చు కోడానికి అనేక కారణాల వల్ల కుదరదు. దీనితో వాళ్ళ బతుకు బయట పడుతుంది. వీళ్ళంతా నాశనం అవుతారు. ఈయుద్ధంలో వీళ్ళు హతమారి పోతారు. పూర్వం చాలమంది .రాజులు కొత్త ఆయుధాలగురించి తెలుసుకోడానికి ప్రయత్నించక పోవడం వల్ల రాజ్యాలు పోగొట్టు కున్నారు. ఇందుకనే ఈ పరుగెత్తే కాలంలో క్షణం నిలకడలేని ఈ మార్పుల ఆర్భాటంలో మనిషి చాతకాని వా[illegible]డదు.

(మిగతా 74 వ పేజీలో)

# ఎదగని మనుష్యులు

(33 వ పేజీ తరువాయి)

ఏపనికైనా సిద్ధంగా ఉండాలి. ఈ కార్మిక నడిపే డ్రైవర్లకు కూడ ఈ ముప్పు వస్తుంది. విమానాలు వాటిస్థానంలో ఆక్రమించడం ఎన్నాళ్ళో పట్టదు. మనిషి మనిషికీ విమానం వస్తుం దేమో .... ఇందుకనే ప్రభుత్వం దూరదృష్టితో ఎప్పుడూ మెలగాలి. అయిదు సంవత్సరాలకైనా బ్రతుకు అనుకుంటే ఆ ప్రభుత్వం కాలానికి ప్రజల జీవితం అలాగే అడుగంటి పోతుంది. మంత్రులందరూ అయిదు సంవత్సరాలకే ఆపద వుళ్ళో ఉన్నా, వారి దృష్టి ఎప్పుడూ అయిదు వేల సంవత్సరాల ముందుకు ప్రసరించాలి. ఇప్పుడు అన్నిరకాల పొలం పనులు చేయడానికి మెషీన్లే ముందుకొస్తున్నాయి. దీనితో వ్యవసాయ కూలీలు పనిలేని వాళ్ళుగా తయారవుతారు. వీళ్ళందరికీ జీవితాన్ని ఇవ్వడానికి తద్వారా దేశం బ్రతుకు పెంచడానికి ప్రభుత్వం పరిశ్రమలు స్థాపించాలి. ఈ ప్రజకూడ ఈ విషయంలో కృషి సల్పడానికి ముందడుగు వేయాలి. ఈపని తప్ప నాకింకొకటి చాతగాదు. ఈపని తప్ప నేను మరొకటి చెయ్యను అంటే వీలుపడదు. ఇంత కన్నా మరోక రకం మనుషులుంటారు. మేము ఏపనీ చేయం అంటారు వాళ్ళు. ఇక ముందు దేశం పనిచేసేవాళ్ళనే గౌరవిస్తుంది కాని,పనిచెయ్యని వాళ్ళను గౌరవించదు. నీ బ్రతుకు నువ్వు బ్రతకడానికి నువ్వు ధైర్యంగా ముందుకొచ్చావు. ఒళ్ళు దాచుకొనే తత్వం నీలో లేదు. ఇందుకు నిన్ను నిజంగా ఎంతో అభినందించాలి. క్రొత్తగా రిక్షాలు తొక్కే వాళ్ళను ఈ రిక్షాలవాళ్ళు అడ్డుపెట్టడంలేదు కదా ... అలాగే నిన్నూ ఎందుకు చూడగూడదూ! ....అంత పిరికితనం ఏమిటి? వాళ్ళ పిరికితనానికి నువ్వు బలికావడమేమిటి? ఇదంతా మూర్ఖుల లక్షణం. అలాంటి తెలివితక్కువ వాళ్ళకు మనం ఎప్పుడూ తల ఒగ్గకూడదు.'

'అయితే బాబూ .... తెలియక అడుగుతాను. మోటారు రిక్షాలొస్తే ఈ రిక్షావాళ్ళంతా ఎలా బతుకుతారు?'

'ఇది నిజంగా ఆలోచించవలసిన విషయం. కాని ఈ రిక్షావాళ్ళకు అలాంటి ఆలోచనే లేదు. పోనీ వాళ్ళకంటే ఏమీ తెలియదనుకో ...వాళ్ళ సంఘం నాయకులు ఆ చందా డబ్బుల గురించే ఆలోచిస్తారు కాని, ఇలాంటి విషయాల గురించి ఏమీ ఆలోచించరు. కనీసం వాళ్ళురిక్షా వాళ్ళ స్వంతం అయ్యేట్లైనా చూడలేక పోయారు. ఈరిక్షావాళ్ళ కష్టసుఖాలను వాళ్ళు నిజంగా చూసేవాళ్ళయితే సంఘం డబ్బుతో ఈపాటికి ఓఆటో రిక్షాను కొని వీళ్ళందరికీ దాన్ని ఎలా నడపాలో నేర్పి ఉండవలసింది.'

'తెచ్చితే మాత్రం ఉపయోగమేటి బాబూ... ఈళ్ళందరికీ ఆ రిక్షాలు ఎక్కడనుంచి వత్తాయి. వత్తే మాత్రం అప్పుడాళ్ళందరికీ పనులుంటాదా ....''

'నిజంగా నువ్వు తెలివైనదానవు గౌరమ్మా... మంచి ప్రశ్న వేశావు. నేను ఈవిషయం ముందే చెప్పాను. ప్రభుత్వం కొత్త కొత్త పరిశ్రమలు స్థాపించి, ఇలాంటి వాళ్ళందరకూ వాటిల్లో పనులు కల్పించి, ఆదుకోవాలని. చూడు నేను నీకు కొద్ది రోజుల్లోనే చదువు నేర్పించి ...నీలో ఎన్నో మార్పులు ప్రవేశపెట్టకపోతే.......'

'ఎందుకు బాబూ అవన్నీ .... ఈబతుకిలా ఎళ్ళిపోతే చాలు.'

'అదిగో మళ్ళీ వెనక్కి వెళ్ళిపోతున్నావు. ఇలా ఆనేదానవు అంట్లు తోముకొనే బ్రతకగూడదూ! .... కాని నీకా పని అంటే ఇష్టమే లేదు. నీశక్తిని నీవు గుర్తించావు. ఎక్కువ కష్టపడటం వల్ల ఎక్కువ సుఖమున్నదని గ్రహించావు. సోమరితనమంటే నీకు గిట్టదు.

ఓ గంట గంటన్నరలో అయిపోయే ఇంటిపని కోసం మిగిలిన గంటల నన్నిటినీ మురుగు కాల్వలో పోయడం నీకు సుతరామూ ఇష్టం లేదు. ఇలాంటి నీకు ఉజ్వల భవిష్యత్తు ఉంది. దేశంలో ఎక్కడైతే సగం శక్తి నిర్జీవమైపోతోందో, అక్కడ నుంచి నువ్వు ఆశాజ్యోతిగా వెలుగుతున్నావు. నీవు ధైర్యానికి, భవిష్యత్తుకు చిహ్నానివి! నీలాంటి వీరవనితల వల్లనే ఎప్పటికైనా ఈ దేశానికి ముక్తి! ఈ సంఘంలో పేరుకొనిపోయిన అనుమానాల పెంటకుప్పల్ని, జుగుప్సాకరమైన కుళ్ళు కాల్వలవంటి వూహల్ని, నువ్వు పెళ్ళగించి పారేసి, ఈమనుషుల మేధస్సులో ఉత్తమ ప్రమాణాలను తీర్చి దిద్దుతావు. ఒక ఆడది మగవాడితో మాట్లాడితేనే చాలు సహించలేని, ఈ దేశపు నెత్తురులో పరిపక్వమైన దృష్టిని వినూత్నంగా సృష్టిస్తావు. నిజమమ్మా నిజం ... నీవు మహోన్నతంగా జ్వలించే విప్లవకాంతివి! నీవు నావూహకు ఏవిధంగానూ అందని చైతన్య స్వరూపిణివి ....! నీవు యుగయుగాల మనుముందు అనంతంగా పయనించే ఎప్పటికీ అంతం కాని మార్గానికి మార్గదర్శినివి!'

'ఎటువంటి ప్లీడరుగారు ...ఏటి బాబూ! ఆ మాటలు ... మీరు దేవుడులా అనుతున్నారు. మీకళ్ళల్లో ఆకాంతి ఏటి బాబూ ...' అంటూ గవరమ్మ అతనివైపే చూస్తూ విస్తుపోయింది. ఆమె ప్రక్క నిలచిన పెద్దకుర్రాడు దీక్షగా అతనివైపు చూశాడు. చిన్న కుర్రాడు తల్లి చెంగు పుచ్చుకొని, భయం భయంగా శేషగిరి వైపు తొంగితొంగి చూశాడు.

శేషగిరి ఒక్కసారి మనుష్యుల్లోకి వచ్చి, 'ఏమిటన్నాను .... నేనేమిటన్నాను ....' అని స్వగతంగా అనుకున్నాడు. 'ఏమిటో పిచ్చిగా వాగేశాను వస్తాను గౌరమ్మా.... రేపు... మరచిపోకు....'' అన్నాడు.గౌరమ్మ అతనుపోయిన దిక్కువైపు అలాగే చూస్తూ ఉండిపోయింది.

(4)

రాత్రి పిల్లలిద్దరూ నిద్రపోయారు. బయట వెన్నెల భవిష్యత్తులా ఉంది. గుమ్మం ముందు కూర్చొని గౌరమ్మ ఏమిటో ఆలోచిస్తోంది. ఏవేవో తెగని సమస్యలు ఆమె నరనరాన్నీ నరకుతున్నాయి. మధ్య మధ్య ప్లీడరు గుర్తుకొచ్చి తెగిన ఆమె ఆశలకు జీవం పోస్తూ ప్రక్కకు తప్పుకుంటున్నాడు.

అప్పుడే గుసగుసలుగా కొన్ని కంఠాలు దగ్గర పడుతూన్నట్లు అలికిడయింది. ఘాటైన చుట్టకంపు ఆమెను ఇబ్బందిపెట్టి ప్రక్కకు తప్పుకుంటోంది. పైమీది తువాలు ఎవరో టప్ మని దులిపి, ఖాండ్రించి ఉమ్మారు. ఇద్దరు ముగ్గురు సకిలించారు. అప్పుడే చిన్న కలకలము నోరు తెరచుకొని ఆవురించి, బద్ధకంగా ఒళ్ళు విరుస్తూ ఆమె ముందు మబ్బులా నిలచింది.

'ఇంకా నిద్రపోలేదా గౌరమ్మా .....' అన్నాడో రిక్షా అబ్బాయి.

'మన సంఘం నాయుడు గారొచ్చారు గౌరమ్మా ....' మరొకడు గౌరమ్మ ప్రక్కకు చేరాడు.

గౌరమ్మ గుండె దడదడలాడింది.

'ఏటి బాబూ ఇలాగొచ్చినారు' అంది.

'అదే గౌరమ్మా ...' అంటూ సంగం నాయుడు ఒకసారి కంఠం సరి చేసుకున్నాడు. ఒక విచిత్రమైన ధ్వని చేశాడు.

ఆ నేలమీదనే అంతా కూర్చున్నారు. గౌరమ్మ నిలబడే ఉండిపోయింది.

'చూడు గౌరమ్మా .... నిన్ను చూస్తే నాకు చాల జాలేస్తోంది. ఆడేమో అగస్మాత్తుగా నీకేదారీ చూపకుండా పోనాడు. పాపం పిల్లలు. ఎలాగ బతుకుతావు .... '

గౌరమ్మ మాటాడలేదు.

'చూడు గౌరమ్మా .... ఒక్కమాట సెప్తానింటావా ... మా ఈధిలో ఓ అమ్మాయుంది. ఆ పిల్లకు పుగాకు కంపెనీలో పని. రోజూ రెండున్నర పైనే తెచ్చుకుంటాది. పని కాడ కెల్లకుండానే, కంపెనీ నోళ్ళు గుర్తుకోసం ఇత్తా ఉంటారే ఆబిళ్ళ అమ్మేత్తూ ఉంటాది. అక్కడి టైముకీపర్ని బుట్టలో ఏసుకుందితే. అంపాత ఆడు మాసీ సూడ సట్టూరుకుంటాడు. మరి ఆ బిళ్ళ కొనుక్కున్న అమ్మి రూపాయి ఏసుకొని మిగిలింది ఆపిల్లకిచ్చేత్తా ఉంటాది. పొలం కపులు కేత్తారే. అలాగే అనుకో. ముందు, ముందు ఉద్యోగాలు కూడ ఇలాగే పులు కిచ్చేత్తారంటలే. ఈపాట [illegible] నాయుడు హుందాగా నవ్వుతూ ఉన[illegible] వాళ్ళు ఎంతమంది [illegible] సర్దీ సరిక్కి [illegible]చుకొని 'చూడు గౌరమ్మా .... పొగాకు పని శానా సులువు. నువ్వు ఊ అంటే ఆ పిల్ల నీకే ఆబిళ్ళ ఇచ్చే ఇదానం చెప్తా. కడుపులో సల్ల కదలకుండా పనిసేసుక పోవచ్చు. ఏటంటావు, అన్నాడు

గౌరమ్మ మెల్లగా, 'ఒక్కరూపాయి నా కేటి సరిపోతాది బాబూ... అయినా కట్టపడే

వాళ్ళకే పొలాలుకాని, కవులుకిచ్చేవాళ్ళకు గింజలివ్వ గోడదని—అదేటో ఆ మద్దే సెప్పినారు కదా.. ఓ.. ఆ తప్పే ఈ బుల్లి సేత్తే తప్పుకాదా బాబా ఆ యాడదీ ఈ యాడదీ కట్ట ఏడటమేమిటి.. అదేమో కూసోని తిండమేటి.... ఏటో నాకేటీ తెలికిండా ఉంది'

''అబ్బో...మంచి సెబుతావుంటే.... సెద్ద ఎదురవుతోందే.... అయితే రిక్షాలొక్కడం మానసంటావ్......

'ఏం బాబూ తప్పా......'

'తప్పా.... తప్పున్నరా.. ఇంకా సిగ్గు నేకుండా మాటాడుతున్నావు. ఆడదానివై పుట్టి మగోళ్ళను రిక్షాలెక్కించుకొని తిరుగుతావా......'

'నాకెందుకు సిగ్గు, మీ కుండాలిగాని, మగోళ్ళయి ఉండి ఆడోళ్ళని రిక్షా లెక్కించుకొ తొక్కునతున్నారు. మీకుండాలా సిగ్గు నాకాని పౌరుషమే లేదు మీకు.....'

'ఆ ఏమిటన్నావ్.. నోటికొచ్చినట్టు వాగు తున్నావే........'

'నాయింటిముందుకొచ్చి మీరు వాగుతున్నారా నేనా.......'

'అబ్బో ఇంతదూరం వచ్చిందా యవ్వారం నాను సెప్తున్నాను ఇనుకో గంయిరమ్మా... నువ్వు రిక్షాలొక్కావా... మర్నాడే మరి ఏత్తా ఉండవు. ఎందుకొచ్చిన గొడవ నీకిందంతా.... సుబ్బరంగా ఈ రిక్షానేను సెప్పినోడికి బాడుగ కియ్యి. పుగాకుసినేసుకో. సక్కగా ఎల్లిపోతుంది సంసారం.'

'ఒకడికి నాను బాడుగకెయ్యడమేటి.... ఆడి కట్టం నేను తినడమేటి. నాకిట్టంనేదు బాబు. నాకట్టమేదో నేనే పడతాను'

రాజాబుద్ధి నీది గంయిరమ్మా... సెజలంతా ఇలాగే ఉంటే కట్టాలే ఉండకపోయేవి. ఒకటి సెప్తాను ఇను. నువ్వు ఇవాళ తొక్కుతావు రేపు ఇంకొకర్తి తొక్కుతాది. ఎల్లుండి ఇంకో వందమంది బయలుదేరుతారు. అప్పుడేమవుద్ది నువ్వు మంచి మడిసివే. ఆళ్ళుసీలాగే మంచోళ్ళవు తారా అప్పుడు మాబతుకుకేమవుద్ది నువ్వే ఆలో చించిసెప్పు. మగోళ్ళందరూ ఆడోళ్ళ రిక్షాలంటేనే రిక్షా లంటేనే ఎగబొకుతారు. ఆల గుణమే అంతగదా.... ఏటంటావు?'

ఈ మాటలతో గంయిరమ్మ ఇహలొంగి పోతుందనుకున్నారంతా. కాని—

'ఎప్పుడో ఏటో జరుగుతాదని ఇప్పుడు నన్ను సావమంటారా..... నాకిన్ని పనులు సూపించి నోరు—మీరే పనులు సూసుకోనేరా... పని సెయ్యాలిగాని పనులకేటి కరువు'

'అబ్బో నువ్వు శౌనా సదువులు సదివావే.... సదువుకున్నోళ్ళను సూడు, ఉజ్జోగాలు నేక ఎలా సచ్చి పోతున్నారో'.

'అయితే నాకు బతకడానికి ఈలుండి కూడా సచ్చిపోమంటారా. ఇకెక్కడి న్యాయం. అయినా మీరు సిన్నప్పటినుంచి ఈ పనేసేత్తున్నారా పుత్తెకట్టినట్టు మాటాడుతారేం... పెట్రోలు రిక్షాలొత్తే అప్పుడేటి సేత్తారు...'

'పెట్రోలురిక్షాలొచ్చినప్పటి మాట కదా'

'అలాగే ఆడోళ్ళందరూ రిక్షాలుతొక్కి నప్పటిమాటగదా అనుకో గూడదు.... ఎందుకిలా ఉల్త పన్నేనికి భయపడి పోతారు. ఈపనిత్తప్ప ఇంకోటని సెయ్యలేం అనుకుంటే ఎప్పుడూ భయంగానే ఉంటాది. ఏ పనేనా సెయ్యగలం అన్నగుండె నిబ్బరం ఉంటె భయమే ఉండదు..'

'నీమాట నాకేమీ నచ్చలేదు గంయిరమ్మా.. నువ్వు సంఘానికి సీడ పురుగివి. నీమూలాన ఆడోళ్ళందరూ సెడిపోతారు. రేప్పొద్దుట మాసెల్లాలు మామాట ఇనరు. ఆళ్ళూ రిక్షాలు తొక్కుతాం మీ లెక్కేంటి అంటారు'

'ఆళ్ళు తొక్కితే నయిమేగా.... ఏడి నీళ్ళకు సన్నీళ్ళు తోడైనట్టుంటాది....'

ఎంత సెప్పినా నిబ్బర కెక్కకుండా ఉందే... సరే సదండిరా ఎలా తొక్కుతాదో సూదాం. దీనికి డబ్బు పిచ్చ మాబాగా పట్టింది. కడవాలుగా సెపుతున్నా నామాటినదు గంయిరమ్మా....'

దీనితో రిక్షా వాళ్ళందరూ తలో మాట నోటికొచ్చినట్టల్లా అనడం మొదలుపెట్టారు. 'ఏం సూసుకొని దీనికీ పొగరు ...' అని ఒకడు 'నాలుగు తగిలనియ్యండె హే ...' అని ఒకడు, 'కళ్ళు మూసుకుపోయి ఏడుత్తోంది ...' అని మరొకడు ఏమేమో కూశారు.

గంయిరమ్మ తీక్షణంగా వాళ్ళ వైపు చూసింది. వాళ్ళ వాదేగాని తన సంగతి వాళ్ళకేమి పట్టదెం అనుకుంది. ఇంతలో ఒకడు, మొహాన్నిమ్మ ఉమ్మండిరా ... రోషి ముండ ఎలా నిలబడిందో.' అన్నాడు. 'ఏడిసింది వూరుకొండిరా ...ఈ సవట నాయాల ఏటిసేత్తాది ... ఏమే గంయిరమ్మా ..ఎవడ్నేనా సూడమంటావేటే. సెళ్ళాడితే ఈకట్టమంతా ఆడే ఏడతాడు. ఏటి ...'అంటూ గుండెల్ని రక్కుతూ నవ్వాడు. అంతా గొల్లు మన్నారు. ఇంతలో ఇంకొకడు, 'కల్లు అమ్మ గూడదూ ... బోలెడు లాభం. నువ్వు కన్ను గీటితే కనకాభిసేకమే ...'

ఎవరేమన్నా గంయిరమ్మ మాటాడలేదు. ఆమె కళ్ళ వెంట అలాగే కారుతున్న నీరు భూమిలో ఇంకిపోయింది.

ఎట్టాక మెల్లిగా ఇంటిదారి పట్టింది. కాని వారిలో ఆ భయం విజృంభించ సాగింది.ఆరాత్రికి రాత్రే సంఘం శక్రటరీ దగ్గరకు వెళ్ళారు. అతను బద్ధకంగా లేస్తూ 'ఏమిటి ఇంత అర్ధ రాత్రి పనిగట్టుక వచ్చారు ... ' అన్నాడు

నాయుడు అంతా చెప్పాడు.

శక్రటరీకి నవ్వు వచ్చింది.

'పిచ్చోళ్ళలా ఉన్నారే .... తిన్నగా ఇళ్ళకు పోయి పడుకోండి ....' అన్నాడు.


కాని, వాళ్ళు కదల్లేదు.

'ఇదిగో సెయ్యొయ్ ... మేం పిచ్చోళ్ళమో..: మంచోళ్ళమో అదంతా ఇప్పుడెందుకు. ఆ గంయి రమ్మకు లైసెన్సొచ్చిందా ఇక మాపార్టీలో వుండడం ఆ కాంగ్రెసెళ్ళాయితే ఆలద్దే పభుత్వం కబట్టెదానికి లై సెన్సు ఇవ్వకుండా సేసేస్తారు. రేప్పొద్దుటొచ్చి కలుస్తాం బాగా ఆలోచించుకో .... ' అన్నారు.

శక్రటరీకి మతి పోయింది. ఇంతలాస్మా త్తుగా ఈ స్వల్ప కారణానికి పిచ్చిలా మారి పోడానికికారణం అతనిపూహకందలేదు. ఇందులో ఏదో కుట్ర వుందనుకున్నాడు. పిల్లంతా ఎదురు తిరిగితే తనపార్టీకి సంఖ్యాబలం తగ్గిసట్టే అని దిగులుపడి పోయాడు. అయినా కాంగ్రెసువాళ్ళు మాత్రం ధర్మానికి కట్టుబడి వుండకుండా ఎట్లా వుండగలరని మనసులో సరిపెట్టుకు న్నాడు. న్యాయంగా బ్రతకటానికి అందరికీ హక్కుంది. ఆమె చేసేదాంట్లో తప్పేముంది,


# రాంతీర్థ బ్రాహ్మి ఆయిల్

స్పెషల్ నెం. 1) రిజిస్టర్డు



చుండు, వెంట్రుకలు రాలుట మాన్పి, వెంట్రుకలను పట్టువలె మృదువుగాను, కాంతిగాను నల్లగాను చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ఇది మెదడును చల్లబరచి, జ్ఞాపకశక్తిని పెం పొందించి, కండ్ల వేడిమి, నిరంతర శిరోబాధ తగ్గించును. హాయిగా నిద్ర పట్టించును.

యోగాసన చార్టు

సచిత్రమైన మా యోగాసన చిత్రపటంలో చూపిన వివిధ యోగాసనముల నిరంతర అభ్యాసమువల్ల ఆరోగ్యకరమైన మంచి శరీరదార్ఢ్యత పొందండి.

పోస్టేజితో ధర రు. 3/— లు మాత్రమే.

## శ్రీ రాంతీర్థ యోగాశ్రం

దాదర్, బొంబాయి 14.

వీళ్ళ మనోర్థతృప్తి పట్టుదలకాని, అని అనుకుంటూ.

నిద్రపోబోయాడు. కాని నిద్రరాదే. ఆలోచించే కొద్దీ ఇదేదో తేలని సమస్యగా అతని మనసులో స్థిరపడటం మొదలుపెట్టింది. ఈ పరిస్థితిని, కాంగ్రెసువాళ్ళు తమ కనుకూలంగా ఉపయోగించుకొని పార్టీలో ముసలం పెడితేనో ....ఇంకేముంది? ఎవ్వరూ అడుగు పెట్టడానికి వీలులేని ఈకంచుకోట ఆటంబాంబు ప్రేలినట్లు పగిలిపోతుంది. ఇప్పుడే జాగ్రత్త పడాలి. యాదవ కులంలో ముసలంలా ఏదో జరుగబోతోంది అనుకున్నాడు.

ఆ మరునాడు ప్లీడరు శేషగిరి అతినేర్పుగా మాట్లాడి లైసెన్సు ఇనస్పెక్టర్నితన గుప్పిటలో పెట్టుకొని, గౌరమ్మకు లైసెన్సు ఇప్పించాడు.

ఈమాట ఆనోట ఆనోట ఊరంతా ప్రాకింది. మరునాడు కొన్ని పత్రికలు ఈ వార్తను ప్రముఖంగా ప్రచురించాయి. ఇది చూసి ఒకవి కుమారుడు మూడు గేయాలు వ్రాశాడు. ఒకవృద్ధకవి, కలియుగాయును గురించి పంచరత్నాలు పకడ్బంధుగా అల్లాడు. ప్లీడరుగారి భార్య లీలఒకవ్యాసం వ్రాసింది. ఏరోజుకారోజు వూళ్ళోని సమాచారం పత్రిక ఈ విశేషానికి సంబంధించిన విషయాలను పూర్తిగా ప్రచురించడం మొదలు పెట్టింది. ప్రజల్లో విపరీత సంచలనం కలిగింది. ఒకొక్కరు ఒక్కొక్కలా చెప్పుకోవడం మొదలుపెట్టారు. కొంతమంది శరీరం ఈమాట వినగానే పులకించింది. కొంతమంది మనసు 'రామ రామ' అని ముక్కుమీద వేలేసుకుంది.

కార్లు కూడ ఇక ముందు ఈముష్టి ఆడవాళ్ళే నడుపుతారేమో అనుకున్నారు చాలమంది. కార్లుగల ధనపురాణీలు పాపం, ఇహ భర్తలను అదుపులో పెట్టడం మరీ కష్టం ... ఇంట్లో దాసీ పిల్లలతో సరసాలు సాగించినప్పుడే పట్టుకోడం కష్టమైపోతూంటే బయట ఈ ఆడ డ్రైవర్లతో వాళ్ళు ఎక్కడెక్కడ ఎలా తిరుగుతున్నారో ఎలా పసిగట్టగలం అంటూ బెంగపడిపోయారు.

ఇలా ఆడవాళ్ళు రిక్షాలు లాగడం వల్ల వాళ్ళ గర్భకోశం దెబ్బతిని ఇక వాళ్ళకు పిల్లలు ఫస్తే పుట్టరు, దీనితో దేశంలో కూలీలకోసం వాన్టెడ్ కాలమ్స్ ప్రకటనలు పెచ్చుపెరిగిపోతాయి. దాసీ పిల్లలు, పిల్లల్ని ఆడించే అబ్బాయిలూ, అమ్మాయిలూ, గంపలు మోసేవాళ్ళు కంటికి కనిపించకుండా పోతారు. ఇక మనమే అన్నింటికీ చావాలి అంటూ ఓ దూరదృష్టి బూర్జువా పాపం ఏడ్చాడు.

ఇహ గౌరమ్మ పాపం రెండు రోజులు రిక్షా మీద తిరిగింది. ఎవ్వరూ రిక్షా ఎక్కలేదు. వెలివేసినట్లు ఆమెను చూస్తున్నారు. మగవాళ్ళ కెందుకనో ఆరిక్షాలో ఎక్కడానికి భయంగాఉంది. ఆడవాళ్ళు గౌరమ్మను అసహ్యించుకుంటున్నారు. కొందరు ఆమె ముందూ వెనుకా తప్పుతున్నారు.

రిక్షావాళ్ళ గుండె గౌరమ్మను చూసినప్పుడల్లా భగభగ మండి పోతోంది. కొంతమంది వయసు మళ్ళిన రసికులు ఆరిక్షాలో ఎక్కడానికి ప్రయత్నించారు. తిరిగి ఎందుకనో తటపటాయించి ఇంకో రెండు రోజులు చూదాం అనుకున్నారు. గౌరమ్మ గుండె నీటిబుగ్గ అయిపోయింది. ఆమెకు ఏమి చేయడానికి తోచలేదు. తనని చూసి అంతా ఎందుకలా భయపడిపోతున్నారు అని ఏడ్చింది. తల పగులకొట్టుకోవాలనుకుంది. ఉత్త చేతులతో ఇంటికి వెళ్ళడానికి ఆమె గుండె కుళ్ళికుళ్ళి ఏడ్చి నీరసించి పోయింది కాని ఏమిచేస్తుంది?

ఆ మరునాడు డి.వై.యస్.పి. దగ్గర నుంచి ఏమి ఆర్డర్లు వచ్చాయో కాని, గౌరమ్మను పోలీసులు అరెస్టు చేశారు. న్యూసెన్సు కేసు పెట్టారు. శేషగిరి ఆమెను జామీనుమీదవిడుదల చేయించి, నీకేం భయం లేదు అన్నాడు. గౌరమ్మ ఆకసంవైపు వెర్రిగా చూసింది. ఆమె మనసులో ఏమిటో అనంతంగా పరిభ్రమిస్తోంది. ఆమె మాట్లాడకుండ ఇంటికి వెళ్ళింది. పిల్లల్ని అలాగే చూసింది. తల్లి కన్నులలోకి పిల్లలు చూస్తూ ఎందుకో భయపడిపోయారు. గౌరమ్మ కన్నులలో నీరు ఉబకలేదు. పిల్లలిద్దరూ బావురుమన్నారు.

గౌరమ్మను అరెస్టు చేశారని జామీను మీద విడుదలచేశారని శేషగిరి కోర్టులో వాదిస్తాడని వార్తాపత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. ఈదెబ్బతో పత్రికల గిరాకీ పెరిగింది. మేజిస్ట్రేట్ కోర్టులో వాద ప్రతివాదనలు, కొల్లేటి చాంతాడులా పెరిగిపోయాయి. వేడివేడి పకోడీల్లాంటి ఆ వాదనలు అందరికీ ఎంతో ఎంతో ఇష్టమయ్యాయి. క్రాస్ ఎగ్జామినేషన్‌లో గౌరమ్మ సమాధానాలు బ్రిటానియా బిస్కెట్లలా ఉన్నాయని కొందరంటే, కొందరు రాకెట్ల లోంచి పైకి జ్వలించే అగ్నిజ్వాలల్లా ఉన్నాయన్నారు. ఇహ ఆమె ఎట్లా ఆకర్షించింది, ట్రాఫిక్ ఏవిధంగా నిలిచిపోడానికి కారణమైంది సాక్షులు ఏకరువు పెట్టిన విశేషాలు, ఓ పెద్ద ప్రణయ సామ్రాజ్యానికి సంబంధించిన చారిత్రక గాధలా తయారై, ఓ విద్యార్థికి పి.హెచ్.డి. డిగ్రీ సాధించి ఇవ్వడానికి వీలైనంత పటుత్వంతో పేపర్లలో నిలిచిపోయాయి.

ఈ హడావుడి అంతా చూసే సరి రిక్షావాళ్ళ గుండె మరింత పీచుపీచుమంది. ఈగొడవ ఇంతటితో వదిలేదికాదనివాళ్ళు హడలిపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరిపోతే న్యాయం, తమ తరపునే చెప్పించుకోవచ్చని ఆలోచించారు.

పార్టీనాయకుల్ని కలుసుకున్నారు.

ఈ అదును దాటితే వీళ్ళని ఆకట్టుకోవడం కష్టమని పట్టణ కాంగ్రెస్‌నాయకులు గట్టిగా భావించారు. అలాగే చూదాం.... ముందు మీరు మాలో చేరండి అన్నారు. కాని ఒక ప్రాణికోరుతున్న ధర్మాన్ని, న్యాయాన్ని ఏసాకుతో కాదనాలో తోచక తలలు పగుల గొట్టుకున్నారు. పార్టీలను పగలగొట్టి పడగొట్టాలికాని, తలలు పగుల గొట్టుకుంటే లాభమేముందని, ఈ సంగతి పైవారికి తెలియ బరిచి, వారి ఆదేశాలకోసం జపం చేస్తూ కూర్చున్నారు. ఈ సంగతి చల్లగా ఆలిండియా కాంగ్రెసు ప్రెసిడెంట్‌గారి దివ్య సముఖానికి తరలివారి అనుజ్ఞకోసం చేతులు జోడించుకొని నిలబడి పోయింది.


కమ్యూనిస్టు పార్టీవారు ఈ విషయం తమ పెద్దలకు మనవి చేసుకున్నారు. న్యాయం అంటూ కూర్చుంటే పార్టీ ముక్కముక్కలై పోయేటట్లుంది. ఇలాంటి సంకట పరిస్థితులలో పార్టీ కోసం ఈ తప్పుచేసినా ఫరవాలేదు. ఆమె రిక్షా తొక్కడం న్యాయవిరుద్ధం అనమన్నారు.

ఈ గొడవ ఇలా రెండుపార్టీల మధ్య విచిత్రంగా తలదూర్చి అందరి తలలనూ ఖరాబు చేసి పారేసింది.

ఇదే అదను అనుకొని ఓ నాటకేశ్వరుడు, ఓ నాటకం అల్లి పారేశాడు. ఆనాటకానికి బోలెడు డబ్బు వచ్చింది. రిక్షారాణి వేషం వేసిన చిట్టి తల్లికి చింతాకు పతకమొకటి స్వేచ్ఛా సమితివారు అందరి సమక్షాన బహూకరించారు. ఓ 'కవిమంత్రి' గారు ఈ గాధను కావ్యంగా తీర్చి దిద్ది సొమ్ము చేసుకోవడమే కాకుండా కావలసినన్ని సన్మానాలు చేయించుకున్నారు.

పాపం కొన్ని మహిళా సంఘాలలో ఈ విషయం మీద వాద ప్రతివాదనలు ప్రజ్వరిల్లి శక్రటరీలు, ప్రెసిడెంట్లు మారిపోవడం తటస్థించింది.

కొంతమంది రాజకీయ నాయకుల తావులు కూడా తలక్రిందులు కావడానికి వీలుందేమోనని



భర్త: (చీరల బేరంచేస్తూన్న భార్యతో) "చీరెలు బేరం చేస్తూ ఉన్నావ్ మీనాన్నగానీ డబ్బు పంపాడా యేం ?"

భార్య: "అబ్బే యువావర్తకుడు మీకు లాటరొచ్చే దాకా డబ్బుకు తొందర చెయ్యను అంటు కనీ"

కొంతమంది పాపం ఆశాజీవులుగా ఎదురు చూడటం మొదలు పెట్టారు.

ఇహ పేపర్ల అమ్మకం సరేసరి. వాటి అమ్మకం అంచనాలకు లెక్క వేయకుండా దాటి పోవడం వల్ల పత్రికాధిపతులు చేతులు రెండూ పైకెత్తి ప్రజల్ని క్షమించమంటూ కోరుకున్నారు. వారి ఈ ఆదరణకు వారి తలలు ఎంతో ఎంతో కృతజ్ఞతా భావంతో వంగిపోతున్నాయని మరీ మరీ విన్నవించుకున్నారు. ఇదే సమయం రా చిక్కింది అనుకుని కొంతమంది పేపర్ బాయ్స్ హీరో పిల్లలు ఆ పేపర్లను బ్లాక్ మార్కెట్ చేశారని దేశమంతా గగ్గోలయి పోయింది.

శేషగిరి వాదంతో ససేమిరా ఏకీభవించని మేజిస్ట్రేటు గియిరమ్మకు ఓ నెల ఖైదు శిక్ష, యాభై రూపాయిలు జరిమానా విధించారు.

శేషగిరి గియిరమ్మను బెయిలుమీద విడిపించి ఆమెకు ధైర్యాన్ని నూరిపోసి, జిల్లా మేజిస్ట్రేట్ కోర్టులో అప్పీలు పడేశాడు. ఆయిన నేరం ఋజువైందని చెప్తూ జరిమానా ఇవ్వక్కరలేదని, జైలుశిక్ష తగ్గిస్తున్నామని చెప్పారు. అయితే శేషగిరి వదల్లేదు. అతను ముందుకు ప్రవహించే నదిలాంటివాడు కాబట్టి, గాలిలేని చోటికి గుండెలా కొట్టుకుంటూ పరుగెత్తే గాలి లాంటివాడు కాబట్టి శ్రమ అనక హైకోర్టులో రివిజన్ పిటీషన్ పడేశాడు.

అంతా హైకోర్టునుండి వెలువడే వార్త కోసం ఆ తీర్పుల ముక్తాఫలం కోసం ఎదురు చూస్తున్నారు. ఇది హక్కులకు సంబంధించిన విషయం, గియిరమ్మకే న్యాయం జరగాలి అని ఒకరు, ఇది సంఘానికి సంబంధించిన విషయం, గియిరమ్మ సంఘద్రోహి.... ఆమెకు న్యాయం జరగకూడదు. సంఘం పతనం చెంద కూడదు అని మరొకరు ఎక్కడ చూసినా ఐక్యరాజ్య సమితిలోని పెద్దమనుష్యుల్లా దెబ్బలాడు కోవడమే కాని ఏకీభవించడం మాట మరిచి పోయారు.

ఇది ఇలా ఉండగా అకస్మాత్తుగా ఓ రోజున మబ్బు అడ్డుకుండా సూర్యుడు తెల్లగా వెలిగి పోతున్న ఓ శుభముహూర్తాన హైకోర్టు నుండి అత్యద్భుతమైన ఓ వార్త వెలువడింది.

న్యాయమూర్తి, గియిరమ్మకు క్రిందికోర్టు వారు విధించిన శిక్ష రద్దు చేసి వేశారు. భారత రాజ్యాంగం ప్రకారం పురుషునికి, స్త్రీలకు సమానహక్కు ఉన్నదన్నారు. ఆడవాళ్ళయినంత మాత్రంలో లైసెన్సు ఇవ్వక పోవడం సమంజసం కాదని

లైసెన్సులు పొందిన ఆడవాళ్ళు మగవాళ్ళ తాలకు కట్టుబడి ఉన్నప్పుడు వాళ్ళను రద్దుచేయడం న్యాయంకాదని సెలవిచ్చారు. కడమాటగా ఆమె వృత్తిని ఆమె వేరొకరికి సక్రమంగా కాలం వెళ్ళబుచ్చుతూవుంటె ఎవ్వరూ అడ్డగించకూడదని, ఇలా అడ్డేవారెవరైనా ఉంటే వైద్యశాలల్లో ఆపరేషన్లు మగవాళ్ళకు పరిచర్యలు చేయమని హించలేని బాపతేకాని మరొక రకం కాదని,



(క్రొత్త మేనేజర్: )యువ జమీందారిణికి కలం అందిస్తూ) "యేదీ..ఒ.కమా.
యువ జమీందారిణి: నోర్మూయ్ ..... వళ్ళుతెలిసే మాటాడుతున్నావా ?"
క్రొత్త మేనేజర్: (గుటకమింగుతూ) మా. ముప్పై వేలకు చెక్కు వ్రాసి య్యివ్వండి

పెదవి చివరలనుండి సన్నని నవ్వును వెలార్చారు. ఈమాట విని అందరూ సంతోషించారు. జడ్జిమెంటు చాలబాగుందంటే చాలబాగుందిఅన్నారు. నర్సులా ఉండవలసిందే రిక్షాలు తొక్కే యువతులూ ఉండవలసిందే అన్నారు.

ఈవార్త రేడియోద్వారా దేశమంతా ప్రాకిపోయింది. పదిహేను సంవత్సరాలైన నిండక ముందే భారత దేశంలోని స్త్రీలు అత్యద్భుత మైన స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నారని లండన్ లోని కొన్ని పత్రికలు వేనోళ్ళ కొనియాడాయి. ప్లీడరు శేషగిరి కీర్తి దశదిశలా వ్యాపించింది. ఆసాయంకాలం అతన్ని ఊరంతా ఊరేగించారు లీల తన భర్తనుచూసి ఉప్పొంగిపోయింది.

కాంగ్రెస్ హైకమేండు, కమ్యూనిష్టుపార్టీ శక్రటరీ గియిరమ్మదే న్యాయం అన్నారు. రిక్షా వాళ్ళ మూర్ఖపు పట్టుదలకు తల వంచాలా దన్నారు. చోటా నాయకులందరూ కాళ్ళు తొక్కుకున్నారు.

ఆరాత్రి గియిరమ్మ దీర్ఘంగా ఆలోచిస్తూ ఇంటిలో కూర్చుంది.

"ఇంకా ఎందుకే అమ్మా అలా ఉన్నావు. .. ఇంక రేపటినుంచి ఫరవాలేదుకదే. . ." అన్నాడు పెద్దకుర్రాడు.

'నీకు తెలియదు నాయనా. . .రేపటి నుంచి మన రిక్షా మొగం ఎవ్వరూ చూడరు. . . . .'

'అదేమే. . .అమ్మా. . .'

వాళ్ళకు భయం బాబూ

భయమెందుకే. . .'

'ఏమోతండ్రీ. . .ఆళ్ళకి నన్నుచూస్తే వల్లమాలిన భయంగా ఉంది.'

'నువ్వన్నీ ఇలాగే చెప్తావు. ప్లీడరుగారు చెప్పారుగా రేపట్నించి హాయిగా మనంబతకొచ్చని'

'ఆయనలాగే చెప్తాడురా. . .కాని మనరిక్షా ఎవ్వరూ ఎక్కరు బాబూ. . .ఆళ్ళకి నీలగా బతకడం అంటే భయం. అలాబతికే వోళ్ళదగ్గరికి ఆళ్ళురాలేరు. ఏం చేత్తాం'' అంది.

తల్లిమాటలు ఆకుర్రాడికి అర్థం కాలేదు. అలాగే తల్లిఒడిలో నిద్రపోయాడు.

ఆరాత్రి అస్తమించిపోతూన్న చంద్రుడు గిలగిల కొట్టుకున్నాడు. వెనువెంటనే చిట్టచీకటి కత్తిపుచ్చుకొని నిలబడింది.

గియిరమ్మ బిడ్డలను దగ్గరగా లాక్కుంది. వారి ఒళ్ళు వెచ్చగా కాలుతున్నట్లనిపించింది. జ్వరం తగిలిందేమోనని నిద్రలోనే అనుకుంది. తిరిగి చేయివేసింది. పిల్లవాడు కెవ్వుమన్నాడు. నిద్రమత్తును విసిరికొట్టి, కొట్టుకుంటూన్న గుండెలా చలించిపోతూ లేచింది. నెత్తిపై సూర్యుడు మండిపోతూన్నట్లుంది. కాళ్ళక్రింద భయంకరమైన నీడలు పిచ్చిపిచ్చిగా రూపం మార్చుకుంటున్నాయి. ఆమె విహ్వలంగా అరచింది. నిప్పులలో ఉడికిపోతూన్న వంకాయలా ఆమె శరీరం ఉడికిపోవడం మొదలుపెట్టింది. ఏడుస్తూ తనకు చుట్టుకుని పోయిన బిడ్డల సిద్ధరినీ ఎత్తుకుంది. ఆ తల్లి బాధ ఆరాత్రి ఏలా చెప్పగలం? ఒక్క విసురుగా ఆమె తలుపు దగ్గరకు వెళ్ళింది. తలుపులు బయట గొళ్ళెం పెట్టబడి వుంది. ఆమె ప్రాణం పైనేపోయింది. ఆ తలుపు గోళ్లతో పట్టి పీకింది. గట్టిగా తన్నింది. మమ్మల్ని బతికించండి బాబూ! మమ్మల్ని బతికించండి అని అరచింది. తన పొట్టకింద ఢడీగరిధరిడి' అని అరచింది. తనపొట్టకింద ఓడ్డలను పొదువుకొని తనతలతో 'కృష్ణా..కృష్ణా అని ఆ తలుపును భయంకరంగా బాదింది. అప్పటికే ఆమె చేతులలోనే ఆబిడ్డల ప్రాణవాయువులు గాలిలో కలిసిపోయాయి. ఆమె పీఠకు నిప్పంటుకుంది. ఒక్కసారి మంటలు తిరిగి చూరును తాకాయి. నక్షత్రాలు ఆకసంలో ఎర్రగా మండిపోయాయి.

ఆతల్లిని, ఆవిప్లవమూర్తిని ఆమంటలో అంపి చేతులుచాచి అందుకున్నాం.

**కావలెను**

కాలవలకు పార్టు టైం ఏజంట్లు కావలెను. వివరములకు, ప్రీ కాంపిల్పుకు వ్రాయండి.

GIRSON KNITTING WORKS, LUDHIANA(201)